## సామాజిక తనిఖీలకే

# పరిమితం




**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి):** ఉపాధి హామీ పథకంలో మాన్యువల్ పద్ధతి ద్వారా జరిగిన చెల్లింపుల్లో రూ.లక్షల అవినీతి జరిగింది. ఉమ్మడి జిల్లాలో 2023-24 సంవత్స రంలో చేపట్టిన సోషల్ ఆడిట్‌లో ఈ విష యం బయటపడింది. అధికారుల ఉదాసీనత కారణంగా సొమ్ము రికవరీ కావడం లేదు. ఉ మ్మడి జిల్లాలో నాగర్‌కర్నూల్, వనపర్తి, మహ బూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలు ఉండగా అంతటా ఈ ప్రహసనం కొనసాగిం ది. సామాజిక తనిఖీల పేరిట గ్రామాల్లో వి చారణ చేస్తున్నప్పటికీ రికవరీని ఏమాత్రం ప ట్టించుకోకపోవడంపై డీఆర్‌డీఏ అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో 1,81,586 జాబ్‌కార్డులు ఉండగా, వారికి 32,42,427పని దినాలను కల్పించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 3,623 ప నులు చేపట్టారు. సామాజిక తనిఖీలో రూ. 9,31,885 గోల్‌మాల్ అయ్యాయని నిర్ధారిం చినా రికవరీకి మాత్రం అధికారులు సాహసిం చడం లేదు. కేవలం షోకాజ్ నోటీసులు జారీ చేసి వదిలేస్తున్నారు. నారాయణపేట జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. జిల్లాలో దాదాపు రూ.16లక్షల అవినీతి చోటు చేసుకున్నట్లు సామాజిక తనిఖీలో తేలిన అధికారికమైన ఒ త్తిళ్లతో ఆఫీసర్లు రికవరీ చేయడానికి సాహ సించడం లేదు. వనపర్తిలో దాదాపు రూ.8లక్ష ల అవినీతి జరిగినా పట్టించు కునే నాథుడే కరువయ్యాడు. మ్యాన్యువల్ విధానం ద్వారా ఉపాధి హామీ డబ్బులు చెల్లించే ప్రక్రియ గతేడాది వరకు కొనసాగడం అక్రమార్కుల కు వరంగా మారింది. బోగస్ మస్టర్ రూల్స్ తీసుకుని అందిన కాడికి దోచుకున్నారు. ఇం దులో అధికారుల ప్రమేయం కూడా ఉంది.కేసులు నిర్వీర్యం ఉపాధి హామీ పథకంలో అక్రమాలు చో టు చేసుకున్నప్పుడల్లా క్రిమినల్ కేసులు న మోదు చేస్తున్నామని అధికారులు చెబు తున్నారు. కానీ నామమాత్రంగా పోలీసుల కు ఫిర్యాదు చేసి ఆ తర్వాత పట్టించుకోవ డం లేదు. లింగాల మండలంలో ఉపాధి హామీ పథకంలో అక్రమాలు జరిగాయని సిబ్బందిపై కేసులు నమోదు చేసినా ఇప్ప టి వరకు రికవరీ చేయకపోవడం గమనా ర్హం. నాగర్‌కర్నూల్, తాడూరుతోపాటు మ రో పది మండలాల్లో రెగ్యులర్‌గా ఉపాధి హామీలో అక్రమాలు జరుగుతున్న అధికా రులు నోరు మెదపకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఉన్నత విద్యను అభ్యసించడానికి

## చేరండి:ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు







# నవభూమి

## పాలమూరు

### అనుబంధం

13 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:3

www.epaper.navabhoomi.in

# ఏదీ ముందు..

# పంచాయతీనా,పరిషత్తా?




**కల్వకుర్తి,ఫిబ్రవరి 12,నవభూమి:-**స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధం అవుతుండడంతో ఆశావాహ అభ్యర్థుల్లో ఆందోళన మొదలైంది. పంచాయతీ ఎన్నికలు ముందుంటాయా...? ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ముందుంటాయా అనేది అర్థంకాక అయోమయానికి గురవుతున్నారు. అధికారులు స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి అన్నిరకాలుగా సన్నద్ధం అవుతుండడంతో, ప్రభుత్వం నుండి మాత్రం ఏ ఎన్నికలు ముందుగా నిర్వహిస్తుందో క్లారిటీ రావట్లేదని పరేషాన్ లో పడ్డారు. బీసీ రిజర్వేషన్లపై ఎలాంటి క్లారిటీ రాకపోవడంతో పార్టీ రహితంగా జరిగే పంచాయతీ ఎన్నికలకు కొంత ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉండడంతో, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ముందుగా జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయని, ఐతే సర్పంచ్ల పదవి కాలం ముందుగా ముగియడంతో పంచాయతీ ఎన్నికలే ముందు నిర్వహిస్తారని రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే ఆశావహ అభ్యర్థులు గ్రామాల్లో అప్పుడే సందడి మొదలు పెట్టారు. గతకొంత కాలంగా ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి లక్షల్లో ఖర్చు చేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. ఇటీవల పరిషత్తు ఎన్నికలు ముందుగా జరుగుతాయనే ప్రచారం ఊపందుకోవడంతో సర్పంచ్ గా పోటీ చేయాలనుకున్న ఆశావహ అభ్యర్థులు ఒకింత అసహనానికి గురవుతున్నారు. ప్రభుత్వం పార్టీ గుర్తుతో కూడిన పరిషత్తు ఎన్నికలు ముందుగా నిర్వహించి అత్యధిక స్థానాలు గెలుచుకోవాలన్న కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఎన్నికల కమిషన్ పరిషత్తు ఎన్నికలు నిర్వహణకు అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. ఏదేమైనా మరో వారం రోజుల్లో నోటిఫికేషన్, ఈ నెలాఖరులోగా పరిషత్తు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై ప్రభుత్వం ఒక క్లారిటీ ఇస్తే కానీ,ఏది ముందు ఏది తర్వాత అనేది తెలిసేలా ఉంది. నోటిఫికేషన్ వచ్చే వరకు ఈ టెన్షన్ మెయింటేన్ చేయకతప్పని పరిస్థితి నెలకొంది.



## అఖండ భజనలో పాల్గొన్న పెబ్బేరు అయ్యప్ప స్వామి భజన బృందం

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**కల్వకుర్తి ,ఫిబ్రవరి 12,నవభూమి:-** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన డప్పు పెద్దయ్యగత ఐదు రోజుల క్రితం అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసిఉప్పల వెంకటేష్,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000/-(మూడువేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాజు, మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య, మాజీ వార్డ్ మెంబర్స్ విష్ణు, పోలే ఎల్లయ్య, యాదయ్య, ఎండి జహంగీర్, ఈదన్న, రాములు, అసత్, విష్ణు, కృష్ణయ్య, పాండురంగయ్య, తోట శ్రీనివాస్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధైర్య పడొద్దు..అండగా నేనుంటా.. బిజెపి రాష్ట్ర నేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**కల్వకుర్తి ,ఫిబ్రవరి 12,నవభూమి:-** ఊరుకొండ మండల కేంద్రంలో ఊరుకొండ గ్రామానికి చెందిన ధార రాములమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూమరణించడం జరిగింది. బిజెపి ఊరుకోండ మండల నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం 5000/- రూపాయలు ఊరుకోండ బిజెపి నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల యువ నాయకులు టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ గౌడ్, సందీప్ కుమార్ బండి మల్లేష్ పోలే ఆంజనేయులు(కిట్టు), కొమ్ము శ్రీనివాసులు ఆంజనేయులు రాచకొండ గోపి కుటుంబ సభ్యులు ధార కృష్ణయ్య లక్మయ్య ధార జంగయ్య ధార కిరణ్ ధార సుధాకర్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన మాజీ మంత్రి



**కల్వకుర్తి,ఫిబ్రవరి 12, నవభూమి:-** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన డిసిసి మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ నిజామోద్దీన్ రోడ్డు ప్రమాదంలో గాయ పడడంతో బుధవారం రోజున ఇంటికి వెళ్లి మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ పరామర్శించారు.గత 45 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారని అన్నారు,విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.మాజీ మంత్రి వెంట మాజీ మార్కెట్ డైరెక్టర్ గంగాధర్, లక్ష్మయ్య గౌడ్,బాలరాజు,సత్యంలు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యను అభ్యసించడానికి

## చేరండి: ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు

**పెబ్బేరు ఫిబ్రవరి 12 (నవభూమి):** పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా సి కృష్ణయ్య , జ్ఞానేశ్వర్ రెడ్డి, రవీందర్, నవీన్ కుమార్, జాకీర్ హుస్సేన్ వెంకటాపూర్ గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాలకు, జిల్లా ఉన్నత పాఠశాల అయ్యవారిపల్లి గ్రామం పాఠశాలలకు వెళ్లడం జరిగింది. ఆయా పాఠశాలలోని విద్యార్థులతో ముఖాముఖిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ, వచ్చే విద్య సంవత్సరం అకాడమిక్ ఇయర్ జూన్ లో అధికంగా విద్యార్థులను అడ్మిషన్స్ చేయించుటకై మీ దగ్గరికి రావడం జరిగిందని తెలిపారు. అధ్యాపకులు మాట్లాడుతూ తమ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఔన్నత్యాన్ని అక్కడి విద్యార్థిని విద్యార్థులతో తెలియజేస్తూ, మీరు పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించి పై చదువుల కోసం ఇంటర్మీడియట్లో మా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్ లో చేరవలసిందిగా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. మా కళాశాల ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండి, నాణ్యతమైన విద్యను అభ్యసించడానికి కావలసిన అన్ని వసతుల తో కూడుకొని, విశాలమైన క్లాస్ రూమ్స్ ఉన్నాయని , అన్ని సౌకర్యాలతో ల్యాబ్స్ ఉన్నాయని పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కృష్ణయ్య తెలియజేశాడు, విద్యార్థులు ఆహ్లాదకరంగా మానసిక వికాసాన్ని పెంపొందించుకోవడానికి, ఆటలు ఆడుకోవడానికి ప్రతి శనివారం గేమ్స్ పీరియడ్ ను కేటాయించామని తెలిపారు. జ్ఞానేశ్వర్ రెడ్డి, రవీందర్ మాట్లాడుతూ మా కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు జేఈఈ మెన్స్ లో మంచి ర్యాంకులు దానప్పటికీ ప్రభుత్వ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రభుత్వ కళాశాల చదువుతున్న విద్యార్థులకు సీతం కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం వనపర్తి జిల్లాలో ప్రైవేటు కళాశాలలకు దీటుగా మంచి మార్కులు, మా కళాశాల ఆణిముత్యాలు అయిన విద్యార్థులు సాధిస్తూ వస్తున్నారని, ఈ మధ్యకాలంలోనే కలెక్టర్ చేతుల అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మా





కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసి ఇంగ్లీష్ మీడియం మరియు తెలుగు మీడియంలో గ్రూపులు ఉన్నాయని, ప్రతి సంవత్సరం మా జూనియర్ కళాశాల నుండి మా విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తూ వస్తున్నారని అక్కడి పదవ తరగతి విద్యార్థులకు తెలియజేశారు. మీరు కూడా మా కళాశాలలో చేరండి మీ భవిష్యత్తు చదువుల అభివృద్ధి కోసం, మేమంతా మార్గదర్శకులుగా మేం మీ వెంట ఉంటామని, మీరు ఉత్తమ ఫలితాలు సాధించడానికి మేమంతా కృషి చేస్తామని తెలిపారు. ఆ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులతో, వెంకటాపురం, అయ్యవారిపల్లి పాఠశాలల మీ విద్యార్థులను మా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్ లో చేర్పించవలసిందిగా వారిని అభ్యర్థించారు. జిల్లా ఉన్నత పాఠశాల వెంకటాపురం గ్రామం, అయ్యవారిపల్లి జిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మా పాఠశాల విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరులో చేరడానికి మా పాఠశాల ఉపాధ్యాయులు, మేమంతా సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నామని అందుకు మేమంతా కృషి చేస్తామని తెలిపారు. జూనియర్ కళాశాల అధ్యాపకులు, అయ్యవారిపల్లి గ్రామంలో అక్కడి పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థులకు పూల మొక్కలను అందజేసి, మీ చదువులతోపాటు పూల మొక్కలను కూడా నీరు పోసి పెంచి ఎదగనివ్వాలని విద్యార్థులకు గుర్తుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సి కృష్ణయ్య, పి జ్ఞానేశ్వర్ రెడ్డి, బి రవీందర్, ఎం నవీన్ కుమార్, ఎండి జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# అఖండ భజనలో పాల్గొన్న పెబ్బేరు అయ్యప్ప స్వామి భజన బృందం

**పెబ్బేరు ఫిబ్రవరి 12 (నవ భూమి):** పాలమూరు జిల్లా కేంద్రంలోని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఏర్పాటు చేసిన అఖండ భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ భజన కార్యక్రమం ప్రత్యేకత ఇంటింటా భజన మన ఇంట్లో భజన కార్యక్రమం 100 వ వారం పురస్కరించుకొని అఖండ భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని శరణు ఘోషతో, భక్తి కీర్తనలతో పాలమూరులో అయ్యప్ప నామస్మరణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు పాల్గొని రెండు గంటలపాటు భజన కార్యక్రమం చేశారు. ఆ సంస్థ వ్యవస్థాపకులు రాజ్ దేశ్ పాండే గురుస్వామి చేతుల మీదుగా పెబ్బేరు భజన బృందానికి సన్మానం, మెమొంట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ దేశ్ పాండే గురు స్వామి మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ కేంద్రంలో ప్రారంభమైన ఇంటింటా భజన మన ఇంట్లో భజన కార్యక్రమం రాష్ట్ర నలుమూలల ప్రతి బుధవారం రోజు నిర్వహించడం ఎంతో శుభదాయకమని వారు తెలియజేశారు. అలాగే పాలమూరు జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ కేంద్రంలో పురుడోసుకున్న ఇంటింటా భజన మన ఇంట్లో భజన కార్యక్రమం ద్వారా పాలమూరులో 100 వ వారం పూర్తి చేసుకుంటున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని పాలమూరు జిల్లా కమిటీ సభ్యులు తెలియజేశారు. అలాగే పెబ్బేరు అయ్యప్ప స్వామి భజన కమిటీ సభ్యులకు అభినందనలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు ఎ బి ఎ డి పి ఎస్ జిల్లా అధ్యక్షులు సీమ నరేందర్, కమిటీ సభ్యులు రమేష్, సంతోష్, పెబ్బేరు అయ్యప్ప స్వామి భజన బృందం సభ్యులు మేకల ఎల్లయ్య, మేకల నాగరాజు, అల్వాల ప్రదీప్ కుమార్, నారాయణ (ఎలక్ట్రికల్), జి.బాలవర్ధన్, బత్తుల. అనిల్ కూమార్, కె.వినోద్,టి.రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# పేదలకు అండగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

## బాధిత కుటుంబాలకు రూ.10,000 ఆర్థిక సాయం



**కల్వకుర్తి,ఫిబ్రవరి12,నవభూమి:-**కడ్తాల్ మండలంలోని మృతి చెందిన మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కొండంత భరోసానిస్తుంది. మండలంలో అనేక కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు తానున్నానని భరోసానిస్తుంది. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో ముత్తి తులసి దాస్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి తులసి దాస్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం తులసీదాస్ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తులసి దాస్ కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డిలు చెరో 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ముదివెన్ గ్రామంలో వరికుప్పల నరసమ్మ కుటుంబాన్ని ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం ట్రస్టు ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ రాజు నాయకులు పుట్టి శ్రీను గణేష్ రామచంద్రయ్య జంగయ్య రాజు పర్వతాలు కృష్ణ అంజి శ్రీకాంత్ రాజా దాసు శ్రీశైలం నరసింహ సాయి కృష్ణ నరసింహ మహేష్ రాములు అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మాతృమూర్తి మృతికి పూలమాలవేసి నివాళులు

## మండల కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల, ఫిబ్రవరి 13 నవభూమి** వీపనగండ్ల గ్రామ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మాతృమూర్తి దేవేంద్రమ్మ వయసు 80 సం,, అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, సీనియర్ నాయకులు ఎస్. రవీందర్ రెడ్డి, గోపి, పోతుల వెంకటరెడ్డి, యాదయ్య, ముంత రాజు, విలేఖరి సూర్యనారాయణ, భరత్ కుమార్ గడ్డల. మద్దిలేటి, వంశీ తదితరులు పార్థిహదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఇలాంటి పరిస్థితుల్లోనే కుటుంబం మనోధైర్యంగ ఉండాలని సలహా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు.

# విద్యార్థులకు డిజిటల్ బోధన ఉపయోగకరం

## జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహానంది




**వీపనగండ్ల, ఫిబ్రవరి 13 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక్కరోజు పాఠ్యాంశాలలో భాగంలో బుధవారం బయో సామాన్య శాస్త్ర సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహానంది మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ డిజిటల్ యాప్ ద్వారా బోధన చాలా ఉపయోగకరమని అన్నారు. ఈ యాప్ ద్వారా విద్యార్థులకు చదువు బోధించడం వలన సులభంగా అర్థమవుతుందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఐ. ఎఫ్. పి యాప్ ద్వారా సులభంగా విద్య ఎలా నేర్పించాలని విషయాన్ని ముందుగా తెలుసుకోవాలని తెలిపారు. ఐ.ఎఫ్.పి ద్వారా జీవశాస్త్రంలో చిత్రాలను చూపిస్తూ విద్యార్థులకు బోధన చేయడం సులభంగా అర్థం చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, అక్బర్ పాషా, రఘురాం, శివకుమార్, సి ఆర్ పి వెంకటేష్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫిజికల్ సైన్స్ టెస్ట్‌కి ఎంపికైన విద్యార్థి మనోజ్



**వీపనగండ్ల ఫిబ్రవరి 13 నవభూమి** వీపనగండ్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి మనోజ్ మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ పరీక్షలు ద్వితీయ స్థానం సాధించారు. టాలెంట్ పరీక్షలో ద్వితీయ స్థానం పొందిన మనోజ్ కు డి సి ఈ బి కార్యదర్శి చంద్రశేఖర్, ఏ ఎం ఓ మహానంది నగదు బహుమతి అందజేశారు. జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం పొందిన మనోజ్ విద్యార్థి రాష్ట్రస్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్ కు ఎంపిక ఇవ్వడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, సి అర్ పి వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# భక్తజన సంద్రం

**గద్వాల, నవభూమి :** జములమ్మ క్షేత్రం భక్తజనంతో కిక్కిరిసిపోయింది. ఎటు చూసినా కనుచూపు మేరలో భక్తులే.. కనిపిస్తున్నారు. అమ్మ వారు పుట్టింటి నుంచి వచ్చిన తర్వాత మొదటి మంగళవారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు క్యూ కట్టారు. తెల్లవారుజామున ఐదు గంటల నుంచే జనం రద్దీ పెరిగింది. జమ్ములమ్మ తల్లి కరుణించవమ్మా అంటూ.. భక్తిభావంతో ఊగిపోయారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచేకాక రాయలసీమ, జిల్లా నలుమూల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. బైనోళ్ల, కుర్వడోళ్ల చప్పుళ్లు.. శివసత్తుల పూనకాలతో జమ్ములమ్మ తల్లీ దీవనలు ఇవ్వంటూ అమ్మవారిని కొలిచారు. సాయంత్రం వరకు లక్ష మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారని ఆలయ చైర్మన్ వెం కట్రాములు, ఈవో పురేందర్‌కుమార్ తెలిపారు. వసతులు లేక తిప్పలు పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు సరైన ఏర్పాట్లు చేయలేక పాలకవర్గం, అధికారులు చేతులెత్తేశారు. అరకొరగా ఉన్న మరుగుదొడ్లతో భక్తులు ఆరుబయటకు పోవాల్సిన పరిస్థితి వచ్చింది. తాగునీరులేక దప్పిక తీర్చుకోవడానికి చిరు హోటళ్లను ఆశ్రయించాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే ట్రాఫిక్ సమస్య భక్తులకు మరింత చికాకు తెప్పించింది. గంటల తరపబడి వాహనాలలో వేచి ఉండాల్సి వచ్చింది. భక్తుల నిలువు దోపిడీ టెండర్‌దారుడు టెంకాయ ధర అమాంతం పెంచేశాడు. ఒకటి రూ.30 వి క్రయించాల్సి ఉండగా రూ.50 అమ్ముతున్నారు.

# ఆహ్లాదకరమైన వాతావరణంలో లాంచీ ప్రయాణాన్ని టూరిస్ట్‌లు సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర మంత్రి జూపల్లి





**వీపనగండ్ల ఫిబ్రవరి 13 నవభూమి** కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రముఖ పర్యాటక క్షేత్రమైన సోమశిల లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు టూరిజం కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి పర్యటించారు. సోమశిల లో భక్తుల విడిది కోసం నూతనంగా నిర్మిస్తున్న షెడ్లను, డార్మిటరీ గదులను మంత్రి జూపల్లి పర్యవేక్షించారు. టూరిజం క్రూయిజ్ లాంచీలో మల్లేశ్వరం ఐల్యాండ్ మరియు అమరగిరి ఐ ల్యాండ్ లను మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. పర్యాటకులను ఆకర్షించడానికి కాటేజ్ లను నిర్మించడానికి కృషి చేస్తామని అన్నాడు. టూరిస్ట్ లు ఇక నుంచి సోమశిల – శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణాన్ని ప్రతి రోజు వెళ్ళేలా చర్యలు తీసుకుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా ఫారెస్ట్ అధికారి, జిల్లా డీఎస్పీ, రాష్ట్ర టూరిజం జిఎం, నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ఆయా శాఖల సంబంధిత శాఖ అధికారులు, సోమశిల మాజీ సర్పంచ్ మద్దిలేటి, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



